నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
మంగళవారం | 14 నవంబర్ 2023 పేజీలు 8

### శ్రీశైలం డ్యాంకు
# స్వల్పంగా కొనసాగుతున్న వరద నీరు



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:**
నది పరివాహక ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా శ్రీశైలం డ్యాంకు తుంగభద్ర నది ద్వారా స్వల్పంగా వరద నీరు కొనసాగుతుంది. సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి 6,660 క్యూసెక్కుల వరద నీరొచ్చి చేరింది. కాగా జలాశయం బ్యాక్ వాటర్ నుంచి మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,400 క్యూసెక్కులు, హంద్రీనీవా సుజల స్రవంతికి 1,210 క్యూసెక్కులు, ముచ్చుమర్రి ఎత్తిపోత లకు 268 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం డ్యాం నీటిమట్టం 841.50 అడుగులుగా నీటి నిల్వ సామర్థ్యం 64.1764 టీఎంసీలుగా నమోదయింది. రెండు జల విద్యుత్ కేంద్రాల్లో ఎటువంటి విద్యుత్ ఉత్పత్తి చేపట్టలేదు.



ఇంటి ముందు అందమైన దీపాల ముగ్గులు

### ఆనందోత్సవాలతో
# దీపావళి సంబరాలు
### దీపలక్ష్మీ నమోస్తుతే...



దీపావళి సంబరాలు చేసుకుంటున్న యువతులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**
దీపావళి వచ్చిందంటే చిన్నారులకు, పెద్దలు సైతం ఆనందోత్సవాలతో పండుగను జరుపుకోవడం అనాదిగా వస్తోంది. చిన్నారులు, పెద్దలు రాత్రి లక్ష్మీమాతకు ప్రత్యేక పూజలు చేసి స్వీట్లను పంచుకుంటారు. అనంతరం రాత్రి వేళ చిచ్చుబుడ్లు, కాకరపుల్లలు, వివిధ రకాల టపాసులతో తమ ఇంటి ఆవరణంలో, వీధుల్లో ఎంతో ఉత్సాహంగా పేలుస్తూ తమ దుర్గతులను తొలగించాలని టపాసులను పేలుస్తారు. దీపావళి రోజు మహిళలు లక్ష్మీదేవికి తిలక, దారణ చేసి విగ్రహం ముందు పూలు, కుంకుమ, పసుపు, గంధం, నైవేద్యం, పండ్లు, కొబ్బరి మొదలైనవి సమర్పన చేశారు. అలాగే బంగారు, వెండి ఆభరణాలు,

మిగతా 6లో

- గర్భాలయ, సామూహిక అభిషేకాలు పూర్తిగా నిలుపుదల
- సాధారణ రోజుల్లో నాలుగు విడతలుగా స్వామివారి స్పర్శ దర్శనం
- స్పర్శ దర్శనం, ఇతర అర్జీత సేవల టికెట్లు ఆన్లైన్లో అందుబాటు
- లక్ష దీపోత్సవం,పుష్కరిణి,నది హారతి, కార్తీక పౌర్ణమి, జ్వాలా తోరణం, భక్తుల దీపారాధనకు ప్రత్యేక ఏర్పాట్లు
- శ్రీశైలంలో కనువిందు చేయనున్న వేడుకలు
- సామాన్య భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శన భాగ్యం కల్పించటమే ప్రధాన లక్ష్యం
- రద్దీ రోజుల్లో స్వామివారి స్పర్శ దర్శనం రద్దు.. అలంకార దర్శనానికి మాత్రమే భక్తులకు అనుమతి
- శ్రీశైల దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.పెద్దిరాజు

2లో




కార్తీకం.. దివ్య శోభితం...

### శ్రీగిరిపై నేటి నుంచి
# కార్తీక మాసోత్సవాలు



### భక్తుల రద్దీతో కళకళలాడిన
# శ్రీశైల మల్లన్న క్షేత్రం

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:**
శ్రీశైల క్షేత్రం ఆదివారం భక్తుల రద్దీతో శోబిల్లింది. దీపావళి పర్వదినం,వరుసగా సెలవు దినాలు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తుల రాక అధికంగా ఉండడంతో క్షేత్రంలో రద్దీ పెరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయదేవాలయ

మిగతా 2లో

### హందనకేరే గిరి సిద్ధేశ్వరస్వామికి పూజలు చేయించిన
# కర్ణాటక ఉప ముఖ్యమంత్రి

- గురువు రుద్రారాధ్యల ద్వారా ఆశీర్వాదం పొందిన డికె శివకుమార్

**హొళగుంద, మేజర్‌న్యూస్ :**
కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా చిక్కనాయకనహల్లి తాలూక హందనకేరే గ్రామంలో కొండపై కొలువైన ద్వితియ కేదరనాథగా ప్రఖ్యాతి పొందిన శ్రీ గిరి సిద్దేశ్వరస్వామి వారికి కర్ణాటక రాష్ట్రం ఉప ముఖ్యమంత్రి డికే శివకుమార్

మిగతా 2లో



గురువు రుద్రారాధ్యల ద్వారా అశీర్వాదం పొందుతున్న డికే శిమకుమార్ కుటుంబసభ్యులు





### అధికారుల బేరం..
# దీపావళి సంబరాలు భారం

6లో

కాసుల వలలో అధికార ఘనం.. ప్రజల జేబుల్లో 'డాం' ఆకాశాన్ని అంటిన టపాసుల ధరలు

## భక్తుల రద్దీతో కళకళలాడిన శ్రీశైల మల్లన్న క్షేత్రం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహణలో ముందస్తు చర్యలు చేపట్టారు.తెల్లవారుజాము నుంచే ఉచిత,శీఘ్ర,అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి.ముందుగా భక్తులు పవిత్ర పాతాళగంగలో పుణ్య స్థానాల ఆచరించి అనంతరం స్వామి,అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## హందనకేరే గిరి సిద్ధేశ్వరస్వామికి పూజలు చేయించిన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి

(మొదటిపేజీ తరువాయి)

రుద్రాభిషేక పూజలు చేయించారు.తెలంగాణ రాష్ట్రంలో జరగుతున్న సార్వత్రిక ఎన్నికల నిమిత్తం వెళ్ళిన ఆయన ఆంధ్రా రాష్ట్రంలో ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీశైల మల్లికార్జున భ్రమరాంబ దేవిలను సందర్శించుకున్నారు. ఆనంతరం ఆయన గిరి సిద్దేశ్వరస్వామి ప్రతిమకు ప్రత్యేకంగా పూజలు చేశారు.గిరి సిద్దేశ్వరస్వామిని సాధరణ భక్తులే కాకుండా రాజకియ ప్రముఖ నాయకులు, సిని నటినటులు, కోర్టు విచారణంలో సమస్యలు ఎదురుకుంటున్న వారు స్వామి వారిని దర్శించి ప్రత్యేకంగా పూజలు సేవా కార్యాక్రమాలను నిర్వహిస్తే స్వామి వారు తప్పక కొరికలను తీర్చుతున్నట్లు ప్రతీతి ఉంది. ఆలా ఎందరో వ్యక్తులు, భక్తులు స్వామి వారి ద్వారా సమస్యలను తీర్చుకున్నారు. ఆ క్రమంలో డికే శివకుమార్ ఒకరని చెప్పచ్చు.ఈ సందర్భంగా గురువు శ్రీ రుద్రారాధ్యులు డికే శివకుమార్‌తో పాటు కుటుంబ సభ్యులకు, ఇతర రాజకియ ప్రముఖులకు, భక్తులకు ఆశీర్వాదం చేశారు.

## మైనారిటీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మైనారిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించింది తెలుగుదేశం పార్టీ అని నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, ఎన్ఎండి ఫయాజ్‌లు అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నాలుగేళ్లల్లో మసీదుల మరమ్మతులకు ఒక్క రూపాయి కూడా వైసీపీ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. మైనార్టీలకు మోసపూరితమైన మాటలు చెప్పపడం వైసీపీ నాయకులు మానుకోవాలన్నారు. దుర్హాన్ పథకం కింద మైనారిటీలకు టీడీపీ పార్టీ ఆర్థిక సాయం అందించిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక దుల్హాన్ పథకం కింద మైనారిటీలకు రూ.లక్ష ఆర్థిక సహాయం ఇస్తామని మోసం ఘనత సీఎం జగన్‌దే అన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎండి షాకీర్, మిద్దె చిన్నహుశేని, చిన్నహుశేన్, ఎస్.జాకీర్, ఖాదర్‌బాషా, మదార్‌సా, అక్బర్, స్కైలాబ్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్



కార్తీకం.. దివ్య శోభితం...

## శ్రీ గిరిపై నేటి నుంచి కార్తీక మాసోత్సవాలు

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** పరమశివుడు స్వయంభు లింగంగా వెలసిన శ్రీశైల మహాపుణ్య కేత్రంలో నేటి (మంగళవారం) నుంచి కార్తీక మాసోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. కార్తీకమాసంలో శివున్ని ఆరాధిస్తే సకల ఫలాలు లభిస్తాయని భక్తుల నమ్మకం.అందుకే మిగతా పర్వదినాల కంటే ఈ మాసంలో శివుడిని ఆరాధించేందుకు భక్తులు ఆరాటపడుతూ శ్రీగిరికి అధిక సం ఖ్యలో తరలివస్తారు. కార్తీకమాసం ప్రారంభమైనప్పటి నుంచి రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామి,అమ్మవార్లను దర్శించుకుని దీపారాధన చేసుకుంటారు.ఈ మాసంలో ప్రతి సోమవారం కనుల పండువగా లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి,కార్తీక పౌర్ణమి రోజున కృష్ణానది వద్ద పుణ్యనదీహారతి, జ్వాలాతోరణం విశేషంగా జరుపుతారు. కార్తీకమాసం పురస్కరించుకుని శ్రీగిరికి తరలివచ్చే భక్తులకు దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేసింది. కార్తీకమాసం శివకేశవులిద్దరికి ఎంతో ప్రీతికరం. ఈ మాసం శివారాధనకు,విష్ణు ఆరాధనకు ఎంతో ప్రసిద్ధి. కార్తీకమాసంలో శివారాధన పుణ్య ఫలితాన్నిస్తుంది.ఈ నెలలో, పగలు ఉపవాసం ఉండి, రాత్రి భుజిస్తూ, ప్రదోషంలో శివున్ని ఆరాధించడం వలన శివానుగ్రహం లభించడంతో పాటు సర్వ దేవతలను పూజించినంత ఫలితం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.ఈ నెలలో పరమేశ్వరుడుని మారేడుదళాలతో, తుమ్మ పూలతో పూజించడం విశేషఫలదాయకం. కార్తీక మాసాని కంతటికి విష్ణుదేవుడు 'దామోదర' నామంతో అధిపతిగా ఉంటాడు.కార్తీక వ్రతాచరణ ప్రారంభంలో 'నిర్విఘ్నం కురు మే దేవ దామోదర నమోస్తుతే' అని దామోదరుని ప్రార్థిస్తారు.ఆదే విధంగా ఈ మాసంలో చేసే ప్రతి పుణ్యకార్యాన్ని కూడా 'కార్తీక దామోదర ప్రీత్యర్థ్యం' అని సంకల్పించడం సంప్రదాయం. కార్తీకమా సంలో గృహనిర్మాణాలు ఆరంభించడం మంచిది.



**పుణ్యనదీ హారతి :** పాతాళగంగ వద్ద కృష్ణవేణమ్మకు విశేషపూజలు నిర్వహించి సాయంత్రం 5 గంటలకు పుణ్యనదీహారతి ఇస్తారు. అనంతరం వాయనంగా సారె సమర్పిస్తారు.

**జ్వాలాతోరణం :** ఆలయం ఎదురుగా గంగాధర మండపం వద్ద సాయంత్రం 6 గంటలకు జ్వాలాతోరణాన్ని నిర్వహి స్తారు.స్తంభాలపై నూనె వత్తుల నుంచి వచ్చిన భస్మాన్ని భక్తులను నుదుట ధరించి మొక్కులు చెల్లించుకుంటారు.

**ఆరోగ్య రహస్యాలు :** కార్తీక మాసం ఆచరణలో కేవలం ఆధ్యాత్మిక అంశాలే కాకుండా ఎన్నో ఆరోగ్య రహస్యాలు ఇమిడి ఉన్నాయి.వాతావరణంలో వచ్చే మార్పుల వలన ఈ కాలంలో పైత్యం ప్రేరేపించబడే అవకాశం ఉంది.కార్తీకంలో ఉదయమే చన్నీటి స్నానాలు చేయడం వలన ఇలాంటి రుగ్మతలను నివారించుకోవచ్చు. వాతావరణ మార్పులను బట్టి ఈ నెలలోనే మన ఉదరాలలో ఉత్పన్నమయ్యే జఠరాగ్ని మందం గా ఉంటుంది.ఈ కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కార్తీక మాసంలో పగలు ఉపవాసం ఉండటం వలన ఈ ఇబ్బందిని నివారించుకోవచ్చు.ఇక ఈ నెలలో ఉసిరిని విధిగా ఆహారం లో వాడాలని చెప్పడంలో పలు ఆయుర్వేద వైద్యాంశాలు ఇమిడి ఉన్నాయి.

**శివాలయాల్లో ఆధ్యాత్మిక శోభ :** ఉమ్మడి జిల్లాలోని శ్రీశైలం, మహానంది, యాగంటి, ఓంకారం, భోగేశ్వరాలయం, కాల్వబుగ్గ, సంగమేశ్వరం, రుద్రకోడూరులోని క్షేత్రాల్లో కార్తీకమాస మాస పూజలు విశేషంగా జరుగుతాయి.వీటి తోపాటు అహెూబిలం, మంత్రా లయం, ఉరుకుంద క్షేత్రాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకొని ఉన్నాయి.

**కార్తీక స్నానం :** కార్తీక మాసంలో ఆచరించవలసిన వాటిల్లో పుణ్య స్నానాలు ముఖ్యమైనవి. కార్తీక స్నానాలు ఆచరించటంతో కాయిక,వాచిక, మానసిక దోషాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయి.ఈ స్నానాలను వీలును బట్టి నదుల వద్ద,పుణ్య నదులను స్మరించుకుంటూ చెరువు, కాలువలు,బావుల వద్ద తెల్లవారకముందే ఆచరించాలి. పుణ్యస్నానాలు ఆచరించిన వెంటనే సమీపంలోని శివాలయాన్ని దర్శించి దీపారాధన,కార్తీక పురాణ పఠనం చేయాలి.

**ఉపవాసం :** ఆధ్యాత్మిక సాధనకు అనువైన కార్తీకమాసంలో ఉపవాసం ప్రధానమైనది.ఈ నెలలో పగలు ఉపవాసం ఉండి రాత్రి భోజనం చేయడం మంచిది.పగలంతా ఉపవాసం ఉండలేని వారు పాలు, పండ్లు,అల్పాహారం తీసుకోవచ్చు. ఈ నెల అంతా ఉపవాసం ఉండకపోయినా కనీసం సోమవారాలు, ఏకాదశి, పౌర్ణమి మాస శివరాత్రి వంటి పర్వదినాలైనా ఉపవాసం ఉండటం శ్రేయస్కరం.

**కార్తీకదీపం :** కార్తీకదీపంలను ఆలయాల్లో సూర్యోదయానికి ముందు సాయం సంధ్య సమయాల్లో వెలిగించాలి. ఇంటిముందు, తులసిచెట్టు వద్ద వెలిగించు కోవచ్చు. దీపారాధన వలన కష్టాలు తొలగిపోయి. ఐశ్వర్యం లభిస్తుంది. పాపాలన్ని తొలగిపోయి పుణ్యం లభిస్తుంది. స్త్రీలకు దీపారాధన సౌభాగ్యకరం. కార్తీక దీపాలను ఆవు నెయ్యితో వెలిగించడం ఉత్తమం. ఈ మాసంలో దీపారాధన కాకుండా దీపదర్శనం ఎంతో పుణ్యదాయకం. కార్తీకదీపం దర్శనం వలన జాతి భేదం లేకుండా మానవులందరికీ, పక్షులు, కీటకాలు, దోమలు జలచరాలైన చేపలు, వృక్షాలు మొదలైన వాటికి పునర్జన్మ ఉండదంట.

**శ్రీశైలంలో భక్తులకు సౌకర్యాలు :** కార్తీక మాసంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.అందులో భాగంగా దేవస్థాన సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించారు. వేకువజామున 3గంటలకు ఆలయ ద్వారాలు తెరిచి ప్రాతఃకాల పూజల అనంతరం 4.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు దర్శనాలు కల్పిస్తారు. సాయంత్రం 5.30 నుంచి రాత్రి 11 గంటల వరకు దర్శనాలు కొనసాగుతాయి. కార్తీకమాసంలో సోమవారాలు, ప్రభుత్వ సెలవుదినాలు తదితర రద్దీ రోజుల్లో స్వామివార్ల స్పర్శదర్శనం వుండదు. స్వామివారి గర్భాలయ అభిషేకం, సామూహిక అభిషేకాలను కార్తీకమాసంలో రద్దు చేశారు. అలాగే సాధారణ రోజుల్లో స్వామివారి స్పర్శ దర్శనాన్ని నాలుగు విడుదలగా అనుమతించ నున్నారు. భక్తులకు అల్పాహారం అందజేస్తారు. క్యూకాంప్లెక్స్లో భక్తులకు ఉచితంగా పాలు, అల్పాహారం, తాగునీరు లతో దుబాటులో ఉంచారు. గంగాధర మండపం వద్ద, ఆలయ ఉత్తరమాఢవీధిలో (శివవీధి) కార్తీకదీపాలు వెలిగించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. ఇక గంగాధర మండపం వద్ద జ్వాలాతోరణం, పాతాళగంగలో పుణ్యనదీహారతి ఉంటుంది. నిత్య కళావేదిక వద్ద, ఆలయ పుష్కరిణి వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.

**లక్ష దీపోత్సవం..పుష్కరిణికి హారతి :** కార్తీక మాసంలో ప్రతి సోమవారం లక్షదీపోత్సవం,పుష్కరిణికి హారతి ఇస్తారు.ఆలయానికి సమీపంలోని పుష్కరిణి వద్ద సాయంత్రం 6.30 గంటలకు స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను తోడ్కొనివచ్చి విశేషంగా పూజాదికాలు నిర్వహిస్తారు.స్వామి,అమ్మవార్లకు,నవవిధ హారతలు ఇస్తారు. అనంతరం లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ దీపోత్సవంలో భక్తులందరూ పాల్గొనవచ్చు. పుష్కరిణికి శాస్త్రోక్తంగా దశహారతలు సమర్పిస్తారు. హారతి కార్యక్రమంలో ఓంకార హారతి, నాగహారతి, త్రిశూలహారతి, నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతులు ఇస్తారు. ఉత్సవమూర్తులకు షోడశోపచారాలతో విశేషంగా పూజాదికాలు నిర్వహించి చివరగా, స్వామి,అమ్మవార్లకు దశహారతలతో నీరాజనాలు సమర్పిస్తారు.



శ్రీశైలం ఆలయం

### సామాన్య భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శన భాగ్యం కల్పించటమే ప్రధాన లక్ష్యం

ద్వాదశ జ్యోతిర్లింగం,అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీశైల మహా క్షేత్రాన్ని సందర్శించేందుకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని,వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు తెలిపారు.సామాన్య భక్తులే లక్ష్యంగా విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు,ప్రశాంత వాతావరణంలో భక్తులందరికీ శ్రీ స్వామి,అమ్మవార్ల దర్శన భాగ్యం కలిగించేలా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.భక్తులు పుణ్య స్థానాలు ఆచరించేందుకు దీపారాధన చేసుకునేందుకు వివిధ ఏర్పాట్లు చేపడుతున్నట్లు, ప్రధానంగా పోలీస్ శాఖ సహకారంతో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తామన్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా అనేక మార్పులు చేపట్టినట్లు పేర్కొన్నారు.కార్తీక సోమవారాలు పౌర్ణమి రోజున ఆలయ పుష్కరణ వద్ద సాంప్రదాయంగా లక్షద్వీపోత్సవం, పుష్కరిణి హారతి తదితర కార్యక్రమాలన్నీ శాస్త్రోక్తంగా నిర్వహిస్తామన్నారు.అందరి సమన్వయ సహకారంతో డిసెంబర్ 12వ తేదీ వరకు నిర్వహించే కార్తీక మాసోత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని ఈవో పేర్కొన్నారు. భక్తులందరూ తరలివచ్చి శ్రీస్వామి,అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.




కృష్ణవేణిమ్మ తల్లికి దశవిధ హారతులు ఇస్తున్న దృశ్యం (ఫైల్)

# మందా విజయ్, నాగేశ్వరరావుపై కేసులు నమోదు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన మందా విజయ్ అను వ్యక్తి వృత్తి రిత్యా అనంతపురం పట్టణం నందు లాయర్‌గా చేస్తూ అక్కడే నివాసం ఉంటూ అప్పుడప్పుడు కొలిమిగుండ్లకు వస్తుంటాడు ఇతను బనగానపల్లె నియోజకవర్గానికి తెలుగు యువత అధికార ప్రతినిధిగా ఉన్నారు. అలాగే నాగేశ్వరరావు ఎం.ఆర్.పి.ఎస్ మండల నాయకునిగా ఉన్నారు. మందా విజయ్ ఇంటికి దగ్గర్లో రోడ్డు ప్రక్కనే కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నాడు. ఆ నిర్మాణం అక్రమం అంటూ సదరు మందా విజయ్ అధికారుల వద్ద లోకాయుక్త నందు కేసులు వేసి యున్నాడు. అంతేకాక ఫేస్‌బుక్ వేదికగా నాగేశ్వరరావు గురించి అతను అక్రమ నిర్మాణం చేస్తున్నాడు అని వివిధ ఆరోపణలతో సదరు మందా విజయ్ వీడియోలు చేస్తూ పెట్టియున్నాడు అలాగే ఈ మధ్యకాలంలో మందా విజయ్ అనంతపురంలో ఉండగా నాగేశ్వరరావు వాళ్లు ఫోన్ ద్వార దూశించారు అని అనంతపురం 3టౌన్ పోలీసు స్టేషన్ నందు నాగేశ్వరరావు వారైన 6 మందిపై కేసు పెట్టియున్నాడు దీంతో 12.11.2023వ తేదీన ఉదయం సదరు మందా విజయ్ కొలిమిగుండ్ల టౌన్ నందుగల తల్లిదండ్రుల వద్దకు వచ్చి ఉండగా దాదాపు ఉదయం 8గంటల సమయంలో సదరు నాగేశ్వర రావు కుటుంబీకులు మందా విజయ్ ఇంటి వద్దకు వెళ్లి ఎందుకు మాపై కేసులు పెట్టి మమ్మల్ని ఇలా ఇబ్బంది పెడుతున్నావు అని వెళ్లగా మాటమాట పెరగడంతో గొడవ పడటం జరిగింది. ఈ క్రమంలో జరిగిన సంఘ టన గురించి సదరు మందా విజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగేశ్వరరావు మరియు మరో 8మందిపైన కొలిమిగుండ్ల పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే నాగేశ్వరరావు వర్గీయులు అయిన రమాదేవి తనను సదరు మందా విజయ్ చాలకాలం నుండి లైంగికంగా వేధిస్తున్నాడని అంతేకాక తమపైనే అనంతపురం నందు కేసు పెట్టాడని దీని గురించి అడగడానికి వెల్తే 12.11.2023వ తేదీ ఉదయం తమపైనే సదరు మందా విజయ్ దాడి చేశాడని ఫిర్యాదు ఇవ్వడంతో కొలిమిగుండ్ల పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. పై రెండు కేసులు నమోదు చేయబడి విచారణలో ఉన్నవి విచారణలో ఈ గొడవ కేవలం వ్యక్తిగతంగా జరిగిన గొడవేగాని ఎటువంటి పార్టీల పరంగా జరగలేదు అని ప్రాథమిక సమాచారం.

# గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ విడుదల

**బనగానపల్లెమేజర్‌న్యూస్ః** ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బనగానపల్లె గ్రంథాలయశాఖ అధికారి బషీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారి స్వగృహం నందు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ఆనాటి మేధావులు పుస్తక పఠనం వలనే చరిత్రకెక్కారని నేటి కంప్యూటర్ యుగంలో పని వొత్తిడి వల్ల మనిషి మానసికంగా వొత్తిడికి లోనవుతున్నాడని అన్ని రకాల పుస్తకాలు గ్రంథాలయాలలో ఒకేచోట అందుబాటులో ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా ఈ నెల 14వ తేదీ బాలల దినోత్సవం సందర్భంగా గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించడం జరుగుతుందని 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న పితామవులను స్మరించుకొనుట 18న విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు , చిత్రలేఖనం మరియు క్విజ్ పోటీలు 19వ తేదీన మహిళా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా దిశ చట్టం, మహిళా సాధికారతపై చర్చ 20వ తేదీన అక్షరాస్య దినోత్సవం డిజిటల్ లైబ్రెరిల వినియోగం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, రామాపురం రామారావు, చెరువుపల్లె రామసుబ్బయ్య, చెరువుపల్లె నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాలుజారి కెసి కెనాల్లో పడి వ్యక్తి మృతి



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జొహరాపురం గ్రామానికి చెందిన బి.రామక్రిష్ణ (41)కెసి కెనాల్లో స్నానానికి వెళ్లి కాలుజారి నీటిలో పడదంతో మృతి చెందినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే..అయ్యప్ప మాలలో ఉన్న రామక్రిష్ణ అనే వ్యక్తి శనివారం రోజు ఎప్పటి లాగానే కెసి కెనాల్లో స్నానం చేసేందుకు వెళ్ళాడు. అనుకోకుండా కాలు జారడంతో మెట్ల పై నుండి నీటిలో పడి పోయాడు. అయితే భార్య పిల్లలకు తెలియకపోవడంతో ఎక్కడికి వెళ్ళాడో అని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తోటి వారు ఇచ్చిన సమాచారం మేరకు కెసి కెనాల్లో స్నానానికి వెళ్లి నీటిలో పడ్డాడని తెలియగా పోలీసులు కెసి కెనాల్లో గజ ఈతగాళ్లతో వెతికించారు. అయిన ఫలితం లేకపోయింది. సొమవారం ఉదయం పడిన చోటు నుండి 3 కిలో మీటర్ల దూరంలో శవమై తేలాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అనుమాన్పాదం కింద కేసు నమోదు చేసుకొని శవాన్ని పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. భార్య బి.సుధా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. మృతునికి ముగ్గురు సంతానం.

# మిరప పంట కోసం సస్యరక్షణ చర్యలు అవసరం

**- ఏడీఏ -500 ఎకరాల్లో ఆశించిన పచ్చపురుగు**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని పలు గ్రామాల్లో సాగు చేసిన మిరప పంటకు పచ్చ పురుగు సోకిందని ఏడీఏ మహ్మమద్ ఖాద్రీ, ఏవో హేమలత తెలిపారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లోని పంట పొలాల్లోని మిరప పంటను పరిశీలించారు. మండలంలో దాదాపు 500 ఎకరాల్లోని మిరప పంటకు పచ్చపురుగు సోకినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిరప



మిరప పంటను ఆశించిన పచ్చపురుగు

పంటకు రైతులు సస్యరక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. తామర పువ్వులు, పచ్చ రబ్బరు పురుగు, కొంచెం బూడిద తెగలు సోకినట్లు వారు తెలిపారు. పచ్చ రబ్బరు పురుగుకు ప్రుక్సామెటమైడ్ 16మిల్లీ/లను 20 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే బూడిద రంగు పురుగుకు అజాక్సిస్లోబిన్ 10మిల్లీ/20 లీటర్లు నీరు కలిపి పిచికారి చేయాలి. ఈ పురుగు తెగుళ్ల పూర్తి అదుపుకు బవేరియా, వర్టిసీలియం, సూడో మోనాస్ ఒకొక్కటి 100మిల్లీ/20 లీటర్ల నీటిలో పంపుకు కలిపి అందులో ప్రతి పంపుకు 200 గ్రాముల బెల్లం కరిగించి నీరు పోసి పిచికారి చేయాలని రైతులకు సూచించారు.

# బాలిక అనుమానాస్పద మృతి



మల్లిక (ఫైల్‌ఫోటో )

**నందికొట్కూరు, మేజర్‌న్యూస్ :** నందికొట్కూరు పట్టణంలోని పగిడ్యాలలో ఓ ఇంట్లో బాలిక ఉరి వేసుకొని మృతి చెందింది. బాలిక కుటుంబ సభ్యులు తెలిపపిన వివరాల మేరకు పట్టణంలోని బైరెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న బోయ రమణమ్మ, బోయ చిన్న రావముదులకు ముగ్గురు సంతానం. వీరిలో రెండవ కుమార్తె మల్లిక (14) పగిడ్యాల మోడల్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతుందన్నారు. ఇంట్లో ఆడుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు తాడు గొంతుకు బిగుసుకొని ఉరి పడి చనిపోయిందని తెలిపపారు. సంఘటన జరిగిన ఇంట్లో ఎవరూ లేరని వారు తెలిపారు. ఆ సమయంలో తల్లి పొలం పనులకు వెళ్లిందని, తండ్రి పెద్ద కుమారుడిని తీసుకొని ఆసుపత్రికి వెళ్ళారని వారు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అదుపుతప్పిన బైకు - ఇద్దరికి గాయాలు

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చిగిలి బస్‌స్టాఫ్ వద్ద మోటారుసైకిల్ అదుపు తప్పి సోమవారం స్కూటర్ నడుపుతున్న వడ్డే రంగనాథ్‌తోపాటు నరసింహులు అనే వ్యక్తికి గాయాలు తగిలాయి. గాయాలైన వ్యక్తి చికిత్స నిమిత్తం ఆదోని ఆసుపత్రికి తరలించారు.





# ఎస్సీ ,ఎస్టీ కేసు నమోదు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్దూరు మజార గ్రామమైన కృష్ణ నగర్ గ్రామానికి చెందిన ఓ మహిళ పట్ల అదే గ్రామానికి మజార గ్రామమైన పెంచికలపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు గౌడ్ అనే వ్యక్తి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కృష్ణానగర్ కొట్టాల గ్రామానికి చెందిన ఓ మహిళ వివోఏగా విధులు నిర్వహిస్తుంది. పెంచికల పల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసులు గౌడ్ అనే వ్యక్తి దగ్గర ఆర్థిక ఇబ్బందులతో రెండు లక్షల 50 వేలు అప్పుగా తీసుకున్నారు. ఈనెల ఆరవ తేదీన సదరు మహిళ పొదుపు సంఘం మీటింగ్‌కు వెలుగు సిబ్బందితో గ్రామానికి వెళుతుండగా ఆటోను ఆపి డబ్బులు ఇవ్వాలని కులం పేరుతో దూషించాడని చేతులతో కొట్టి అవమానించారని సదరు మహిళ ఫిర్యాదు మేరకు ఎస్ఐ.అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అప్పుల బాధ తాళలేక రైతు మృతి

**ఓర్వకల్లు,మేజర్‌న్యూస్ :** అప్పుల బాధ తాళలేక రైతు మృతి చెందినట్లు ఎస్సై రాజారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని కన్న మడకల గ్రామానికి చెందిన పెద్దమద్దిలేటి కుమారుడు బోయ మహేష్ తనకున్న ఒకటిన్నర ఎకరా పొలంతోపాటు మరో ఏడు ఎకరాలు కౌలుకు తీసుకొని పంటలు సాగు చేశాడు. అయితే పంటలు సరిగా పడకపోవడంతో వ్యవసాయ నిమిత్తం సుమారు తొమ్మిది లక్షల రూపాయలు అప్పుచేసి ఎలా తీర్చాలో తెలియక ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు బాధితుడిని కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ రాజారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఒక కుమారుడు ఒక కుమార్తె సంతానం.

# రేషన్ బియ్యం పట్టివేత



పోలీసులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం, బొలేరో వాహనం

**మిద్దూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని మిద్దూరులో రేషన్ బియ్యం బ్రహ్మంగారి మఠం వద్ద 30 క్వింటాళ్ళకు పైగా బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొంత మంది దళారులు ప్రజల నుంచి తక్కువ రేటుకు కొనుగోలు చేసి వ్యాపారస్తులు ఎక్కువ రేటుకు అమ్ముకొని మిల్లర్లకు తరలిస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తులపై నిఘా పెట్టామని, రేషన్ బియ్యాన్ని అమ్మినా కొన్న చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఒక వ్యక్తికి 6 కేజిల బియ్యం అందిస్తుంటే ఆ బియ్యాన్ని దళారుల మూలంగా రేషన్ బియ్యం పక్కదారి పడుతుంది. కొందరు ఇంటి వద్దకు పొరుగులు, తదితర వాటికి అమ్ముకుంటున్నారు. వారు దళారులకు అప్పగిస్తున్నారు. ఎవరైనా సమాచారం అందించి నట్లయితే వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని ఎస్సై జగన్మోహన్ తెలిపారు. సోమవారం ఉదయం అమలాపురం నుంచి అక్రమంగా తరలిస్తున్న 70 బస్తాల రేషన్ బియ్యాన్ని, బొలేరో వాహనం ఎపి 39 వై 3455 , ముద్దాయిలైన ఖాజా మొహిద్దీన్, సద్దాం హుసేన్, మరో ఆరుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

# అనాధ వ్యక్తి మృతి

**– అంత్యక్రియలు చేసిన పంచాయతీ సిబ్బంది**



అనాథ శవానికి నివాళులర్పిస్తున్న మాణిక్యరాజు

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో బస్టాండ్‌లో నివాసం ఉంటున్న అనాథ మహిళ సోమవారం తెల్లవారుజామున మృతిచెందింది. గ్రామంలో బిక్షాటన చేస్తూ అనారోగ్యానికి గురై బస్టాండ్‌లో నివాసముంటూ సోమవారం మృతిచెందింది. ఈవిషయాన్ని సర్పంచ్ అయ్యమ్మ, వైకాపా సీనియర్ నాయకులు మాణిక్యరాజుకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకొని మాణిక్యరాజు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు చేపట్టడం జరిగింది. పంచాయితీ సిబ్బంది రాజు, శీను, తాయన్న, నరసింహులు, పెద్ద ఈరన్న పాల్గొన్నారు.

# ఆలంకొండలో బోరు బండికి అగ్ని ప్రమాదం



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఆలంకొండ గ్రామంలో పొలాల మధ్యన ఉన్న బోరు బండిలో అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరుగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. బోరుబండి లో సామాన్లు కాలిపోయాయి. స్థానికులు నీళ్లతో మంటలను అదుపు చేశారు.

# ఈ నెల 27 నుండి శ్రీ చౌడేశ్వరీదేవి మండలదీక్ష ప్రారంభం

**బనగానపల్లెరూరల్,న్యూస్ః**

నందవరంలో వెలిసిన సాక్షిమాత శ్రీ చౌడేశ్వరీదేవి మాలాధారణ ఈ నెల 17వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని ఆలయ ఈ.వొ రామానుజన్ తెలిపారు. కార్తీకమాసంలో ప్రతి కార్తీక పౌర్ణమి నుండి అమ్మవారి మండల దీక్ష ప్రారంభం అవుతుందన్నారు. డిసెంబరు 17వ తేదీ ఆదివారంనాడు అర్థమండల దీక్ష (21రోజులు),డిసెంబర్ 27 బుధ వారం నుండి ఏకాదశామ్మిక దీక్ష (11)రోజు దీక్ష స్వీకరించవచ్చునని వారు తెలిపారు. అలాగే కార్తీక పౌర్ణమి రోజున సాయంత్రం 6గంటలకు అమ్మవారికి పళ్లకిసేవ సహస్ర దీపాలంకరణ, ఉయ్యాలసేవ, మహా మంగళహారతి నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.



# చంద్రబాబునాయుడికి మద్దతు తెలిపి సీఎంను చేసుకుందాం

**– కౌతాళంలో 'బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం**



ప్రజలకు టీడీపీ మేనిఫెస్టోను అందజేస్తున్న టీడీపీ నాయకులు

**కౌతాళం, మేజర్‌న్యూస్:** వచ్చే 2024 ఎన్నికల్లో చంద్రబాబునాయుడికి మద్దతు తెలిపి సీఎంను చేసుకుందామని టీడీపీ ఎస్సీ జిల్లా కార్యదర్శి, బూత్ ఇన్‌చార్జి రాజబాబు అన్నారు. ఈ మేరకు సోమవారం మండలకేంద్రమైన కౌతాళంలోని ఎస్సీ కాలనీలో 'బాబు ష్యూరిటీ– భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమాన్ని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి, క్లస్టర్–3 ఇన్‌చార్జి వెంకటపతిరాజు, యూనిట్ ఇన్‌చార్జి కాశీ విశ్వనాథ్ ఆదేశాల మేరకు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకు తెలియజేశారు. చంద్రబాబునాయుడిని గెలిపించుకుంటే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని, మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని వివరించారు. టీడీపీ పార్టీ అదికారంలోకి వస్తే పొందే ప్రయోజనాలు గురించి ప్రజలకు తెలియజేసి హామీ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసప్ప, గాబ్రేల్, రాంబాబు, రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందజేత

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమరి పట్టణంకు చెందిన బేస్బాల్ క్రీడాకారులు అయిన అబు బాకర్,అల్తాఫ్, జుబెర్ మరియుషాహిద్ లకు జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు రాష్ట్ర జట్టు తరపున పాల్గొనుటకు అవసరమైన ఆర్థిక సహాయమును ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు చక్రం బీడీ అధినేత శ్రీ ముల్లా షబ్బీర్ అహ్మద్ 15 వేల రూపాయల నగదు క్రీడాకారులకు అందజేసినట్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పిడి దాదా పీర్ తెలిపారు. ఈ క్రీడాకారులు ఈనెల 2న నెల్లూరు జిల్లా కసుమూరు నందు జరిగినటువంటి ఎంపిక పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.వీరు ఈనెల 23వ తేదీ నుంచి పంజాబ్ రాష్ట్రం నందు జరగబోతున్న జాతీయస్థాయి బేస్బాల్ పోటీల్లో మన రాష్ట్ర జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తారు. ఎంపికైన క్రీడాకారులను ముల్లా షబ్బీర్ అహ్మద్ అభినందిస్తూ జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి మన రాష్ట్రానికి,మన జిల్లాకు మరియు మన గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అలాగే విజయం సాధించి పతకంతో రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిడి దాదా పీర్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

# పోస్టల్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన జిడిఎస్ జాతీయ కార్యదర్శి



పోస్టల్ ఇన్‌స్పెక్టర్‌తో జిడిఎస్ నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు నూతన పోస్టల్ ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన రమేష్ రెడ్డిని మర్యాదపూర్వకముగా జిడిఎస్ జాతీయ కార్యదర్శి చంద్రశేఖర్ కలిశారు. ఈ సందర్భంగా పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లో అందరూ బాగా పనిచేస్తారని అలాగే ఎమ్మిగనూరు సబ్ డివిజన్ జిల్లా స్థాయిలో జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. అలాగే ఇకముందు కూడా అందరితో పని చేసి కలిసి కలిసికట్టుగా పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మహ బూబ్ బాషా జీడీఎస్ జిల్లా కార్యదర్శి ఎస్ మాదన్న, ఆదోని బ్రాంచ్ కార్యదర్శి డి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున, బసప్ప శంకుమర్, మెయిల్ ఓవర్స్ దివాకర్, జవీద్ భాష, మచాపురం అనుమంతు పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** ఏపీ వైఎస్ఆర్ వెలుగు క్రాంతి పథకంలో వివోఏలుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగభద్రత కల్పించాలని వివోఏ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రభుదాస్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని క్రాంతి పథకం కార్యాలయం నందు వివోఏ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంకు జిల్లా అధ్యక్షుడు రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీవోఏలకు ఉద్యోగ భద్రత, హెచ్ఎర్ పాలసీ వర్తింపు,కనీస వేతనం రూ.26వేలు, ఇవ్వాలని సీనియర్ వివోఏలకు సీపీలుగా పదోన్నతి కల్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నామని తెలిపారు. జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా ఆరెకల్ రవికుమార్, ఉపాధ్యక్షుడిగా మిన్నల్లతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలోసంఘం నాయకులు పద్మావతి, కడప జిల్లా కార్యదర్శి నాగరాజు, రావ లింగప్ప, లోజ్నారెడ్డి, విజయ్ బాస్కర్, బాలస్వామి, తిక్కన్న, వరలక్ష్మి, మౌలాలి. వినోయ్‌లు పాల్గొన్నారు.




# మేకడోనాలో రూ.10లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు

**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని మేకడోనా గ్రామంలో రూ.10 లక్షలతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వేనుక భాగమున ఉన్న రోడ్డు. రైతుభరోసా కేంద్రానికి వెళ్లే రహదారికి ఇరువైపులా 145మీటర్ల వరకు మురుగు కాల్వ నిర్మాణంతో పాటు గ్రేవల్ వంటి పనులు చేపట్టడం జరిగిందని గ్రామ ఉప సర్పంచి జావిద్ భాషా విలేకరులకు తెలిపారు. అలాగే తమ గ్రామంలో ఇటీవల జరిగిన గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే.వై.బాలనాగిరెడ్డిని కొంత మంది గ్రామస్తులు తమ గ్రామంలో మురుగు కాలువలు సక్రమంగా లేవని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన గ్రామప్రజలకోరిక మేరకు హామీ ఇవ్వడం జరిగిందని అయన తెలిపారు. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సహకారం స్థానిక మండల నాయకులు సహకారంతో ఈ పనులు చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు.



# శ్రీశైల దేవస్థానానికి లడ్డు ప్రసాదాల ట్రేల బహూకరణ



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న లడ్డు ప్రసాద తయారీ విభాగానికి హైదరాబాద్‌కుచెందిన పి.సాయి బాబు,ఎం.రవికుమార్ అనే భక్తులు స్టీల్ ట్రేలను విరాళంగా అందజేశారు.లడ్డు ప్రసాదాల తయారీ సందర్భంలో వినియోగించేందుకు వీటిన అంద జేసినట్లు,వీటి విలువ సుమారు రూ.2,94,000 దాకా ఉంటుందని దాతలు పేర్కొన్నారు. ఆలయ ఏఈఓ ఐ.ఎన్.వి.మోహన్ సమక్షంలో వాటిని అందజేయగా దేవస్థానం తరపున దాతలను శేష వస్త్రం,లడ్డు ప్రసాదాలతో సత్కరించారు.

# శ్రీ వీరప్పయ్య నేలమఠంలో కార్తీక మహోత్సవాలు

**బనగానపల్లెమేజర్‌న్యూస్ః** బనగానపల్లె పట్టణ సమీపంలోని శ్రీశ్రీశ్రీ వీరప్పయ్యస్వామి నేట మఠం నందు ఈ నెల 14వ తేదీ మంగళవారం నుంచి డిసెంబర్ 12వ తేదీ మంగళవారం వరకు కార్తీక మహోత్సవ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి రబ్బా వీరయ్య మరియు బ్రహ్మశ్రీ మఠం శ్రీనివాసాచార్యులు తెలిపారు. కార్తీక కడసోమరవారంనాడు శ్రీ విరాట్ విశ్వకర్మ నాటక మండలి గుండంపాడు నాగరాజేశ్వరాచారి వారిచే బ్రహ్మంగారి చరిత్ర నాటకం ప్రదర్శించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్తీక మాసం నందు ప్రతిరోజు స్వామి వారికి నిత్యాభిషేకాలు , కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయండి



గ్రంథాలయ అధికారి అరుణకుమారి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి అరుణ కుమారి తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ వారోత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. 14న గ్రంథాలయ వారోత్సవాలు వేడుకలను ప్రారంభించి బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు ,మాదకద్రవ్యాలపై అవగాహన పుస్తక పఠన ప్రాముఖ్యత, 16న గ్రంథాలయాల అభివృద్ధికి కృషిచేసిన కీర్తిశేషులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, డాక్టర్ ఎస్సార్ రంగనాథన్, పాతూరి నాగభూషణం లను స్మరించుకొనుట ,17న కవి సమ్మేళనాలు రచయితల సందేశాలు,18న పాఠశాల విద్యార్థి విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు, 19న దిశా చట్టం మహిళా సాధికారతపై చర్చ ,20న డిజిటల్ గ్రంథాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం తో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలను నిర్వహిస్తామన్నారు గ్రంథాలయ వారోత్సవాలలో విద్యార్థులు ,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని గ్రంథాల య అధికారి అరుణ కుమారి కోరారు.

# గోనెగండ్ల కార్తీక పూజలు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్ల తో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో కార్తీక పూజలు సోమవారం నుంచి ఈశ్వరదేవాలయాల్లో భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. గోనెగండ్లలోని నీలకంఠేశ్వరుని దేవాలయంలో వీరశైవమఠం పీఠాధిపతి శివయ్య స్వామి రుద్రాభిషేకం నిర్వహించి పూజలను ప్రారంభించారు. అలాగే మండల పరిధిలోని గాజులదిన్నె, కులుమాల, ఆలువాల, హెచ్ కైరవాడి, పెద్దనేలటూరు, చిన్ననేలటూరు, వేముగోడు, గంజహళ్లి, బైలుప్పల, అగ్రహారం గ్రామాల్లో కార్తీక పూజలు ప్రారంభమైయ్యాయి. భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు జరుపుకున్నారు. ఈశ్వర దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోనెగండ్లలోని నీలకంఠేశ్వర దేవాలయంలో సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించారు.




ఈశ్వరదేవాలంలో రుద్రాభిషేకం నిర్వహిస్తున్న శివయ్యస్వామి

# గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేద్దాం


గ్రంథాలయ ఇంచార్జీ అధికారి ఆర్. ఇ. శ్రీధర్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నేటి నుంచి ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గల అన్ని శాఖ గ్రంథాలయాలలో 56వజాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని, అదే విధముగా నంద్యాల పట్టణంలోని గల పింగళి సూరన స్మారక శాఖా గ్రంథాలయంలో నేటి నుండి 20 వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించబడునని పింగళి సూరన స్మారక నంద్యాల శాఖా గ్రంథాలయం ఇంచార్జ్ అధికారి ఆర్. ఇ. శ్రీధర్ తెలిపారు. ఈ సంధర్భంగా 14 వ తేదీన గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు మరియు బాలల దినోత్సవం 15వ తేదీన పుస్తక ప్రదర్శన, పుస్తక పఠన ప్రాముఖ్యత గురించి అవగాహన,16వ తేదీన గ్రంథాలయ ఉద్యమకారులు గాడిచర్ల హరి సర్వోత్తమరావు,అయ్యంగి వెంకటరమణయ్య,డాక్టర్ ఎస్.రంగనాథన్ ,పాతూరి నాగభూషణం మొదలైన వారిని స్మరించుకొనుట, 17వ తేదీన కవి సమ్మేళనాలు సెమినార్లు రచయితల సందేశాలు, 18వ తేదీన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ , చిత్రలేఖన పోటీలు, 19వ తేదీన ఇందిరా గాంధీ , ఝాన్సీ లక్ష్మీబాయి ల జయంతి మరియు విద్యార్థినీ విద్యార్థులకు దిశా చట్టంపై అవగాహన, చివరి రోజు 20వ తేదీన సామూహిక స్వీయ పఠణము పై అవగాహన మరియు జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు, వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖుల చేత బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుందని గ్రంథాలయ ఇంచార్జీ అధికారి ఆర్. ఇ.శ్రీధర్ తెలిపారు.

# నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు జరగనున్నట్లు పాములపాడు గ్రంథాలయ అధికారి కృష్ణారెడ్డి తెలిపారు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 14వ తేదీ నుండి 20 తేది వరకు నిర్వహిస్తామని 14వ తేదీన బాల వల్ల దినోత్సవం 15న పుస్తక ప్రదర్శన కార్యక్రమం 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖుల గురించి స్మరించుకొనుట,17,18 విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన ఆటల పోటీలు నిర్వహించుట 19న భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించి కార్యక్రమాన్ని ముగిస్తామని ఆయన తెలిపారు పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందిస్తామని చెప్పారు.

## ఉమామహేశ్వరులను దర్శించుకున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే

**బనగానపల్లెరూరల్,న్యూస్:** ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ యాగంటి ఉమామహేశ్వరులను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథ రెడ్డి సతీసమేతంగా దర్శించుకున్నారు. వారు ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు వారికి పూర్ణకుభంతో స్వాగతం పలికారు. అనంతరం ఉమామహేశ్వరులకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ ఛైర్మెన్ తోటబుచ్చిరెడ్డి, ఆలయ ఈ.వొ చంద్రశేఖర్ రెడ్డీలు వారిని సత్కరించారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.


యాగంటి క్షేత్రంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే

## ఈ నెల14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం


గ్రంథాలయ శాఖ అధికారిణి ఆశాజ్యోతి

**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో ఈనెల14నుంచి 20వ తేదీ వరకు 56వ జిల్లా గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూర్ సుభాష్ చంద్రబోస్ గారి ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నాయని పెద్దకడుబూరు గ్రంథాలయ శాఖ అదికారణి ఆషాజ్యోతి ఆదివారం విలేకరులకు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. అలాగే అదేరోజున బాలల దినోత్సవం వేడుకలను కూడా జరుపుకోవడం జరుగుతుందని అమె అన్నారు.15వ తేదీన పుస్తక ప్రదర్శన ఏర్పాటు.16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్నప్రముఖులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తంరావు. శ్రీ అయ్యంవెంకటరమణయ్య.శ్రీఎస్.ఆర్రంగనాథ్. పాతూరి నాగభూషణం లను స్మరించుకుంటు 17,18న విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన,క్విజ్, చిత్రలేఖనము, క్రీడా పోటీలు 19న మహిళా దినోత్సవం. 20నపై కార్యక్రమంలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఆమె తెలిపారు.

# ఘనంగా హజరత్ అల్లావలి సాహెబ్ ఉరుసు

**హొళగుంద,మెజర్న్యూస్ :** హొళగుంద మండలం దేవరగట్టు కొండ వద్ద ఉన్న హజరత్ అల్లావలి సాహేబ్ 17వ ఉరసు ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి.ముజావర్ మస్తాన్ ఆధ్వర్యంలో ఉరసు ఉత్సవాలు జరిగాయి.సాహేబ్ను దర్శించు కుంటే మానసికంగా ఇబ్బందులు పడుతూ ఆనారోగ్యానికి గురైన వారికి,భూతాలు సోకిన వారికి ఇక్కడ తోలగుతాయని ముజావర్ చెప్పారు.ఉరసు ఉత్సవాలకు వచ్చిన భక్తులకు అన్నధాన కార్యాక్రమం ఏర్పాటు చేశారు.

## ఈ నెల 15న కొలిమిగుండ్ల పోలీసు స్టేషన్‌లో వాహనాల వేలం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల పోలీసు స్టేషన్‌లో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకోబడిన 6 వాహనాలకు అనగా హోండా షైన్, బజాజ్ పల్సర్, స్పెండర్, బజాజ్ ప్లాటినా, హీరో ఇగ్నైటర్, లగేజి ఆటోలను నంద్యాల ఆర్డీవొ నిర్ణయించిన ధరల ప్రకారము ఈ నెల 15 బుధవారం ఉదయం 10గంటలకు కొలిమిగుండ్ల పోలీసు స్టేషన్ ఆవరణములో ఆళ్లగడ్డ డి.ఎస్.పి ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించబడును ఆసక్తిగల వారు 5000రూపాయల డిపాజిట్ చెల్లించి ఈ వేలం పాటలో పాల్గొని పై వాహనాలను దక్కించుకోవలసినదిగా తెలియజేస్తున్నాము.

# ఇరిగెలను కలిసిన జనసేన నాయకులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లా రెడ్డి ని శిరివెళ్ళకు చెందిన జనసేన ముఖ్య నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరిగెల పార్టీ బలోపేతానికి సంబంధించి కార్యక్రమాలపై పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే చిన్న కంబలూరు గ్రామానికి చెందిన జనసేననాయకులు బీరప్ప ఆధ్వర్యంలో యువకులు ఇరిగెలను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో పెసరాయి చాంద్ బాషా నాగరాజు శెట్టి, ఆలమూరు గౌస్,ఇబ్రహీంఖాన్, మాలి బాషా,జబీవుల్లా,పెసరాయి ఇబ్రహీం, ఖుద్దూస్, నయూమ్, రఫీ,పెద్ద బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ చంద్రబాబు రావాలి

బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రాలను చేస్తున్న టిడిపి నాయకులు


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న టీడీపీ నాయకులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్:** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తిరిగి మళ్ళీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టాలని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్అన్సర్ భాష పేర్కొన్నారు. సోమవారం స్థానిక రెండవ వార్డ్ లోని 211వ బూతు నిర్వహిస్తున్న బాబు సూరీటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాల్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరమే ఆడపడుచులకు జిల్లా వ్యాప్తంగా ఉచిత ప్రయాణం, 18 సంవత్సరం నిండిన ప్రతి మహిళకు నెలకు రూ 1500, రైతులకు ఏడాదికి 20,000, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 చొప్పున అందజేస్తామన్నారు. చాగలమర్రిలో పట్టణంలోని 19 బూతులలో టిడిపి నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు ఇంటింటికి వెళ్లి టిడిపి ప్రభుత్వం వస్తే జరిగే మేలును వివరిస్తారన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు ముల్లా షాబుల్, క్లస్టర్ ఇంచార్జ్ ముల్లా అజిముద్దీన్, ప్రచార కార్యదర్శి ముల్లా గఫార్, ప్రధాన కార్యదర్శి ముల్లా ఆలంసాగారి హనీఫ్, టిడిపి నాయకులు నూర్ భాషా, అబ్దుల్లా, జిలేబి షరీఫ్, భాష, నరసింహ, నాగూర్ భాష, హుస్సేన్ వల్లి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా తీర్పు కోసమే జనంలోకి ..ఉపసర్పంచ్ షేక్ సోహెల్

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** జగనన్న ప్రజా రంజక పాలన పై ప్రజా తీర్పు కోసం జనంలోకి వెళ్తున్నామని చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ షేక్ సోహెల్ తెలిపారు. పట్టణం లోని 2 వ సచివా లయ పరిధిలోని 6వ వార్డులో సోమవారం ఆయన ఆంధ్రప్రదేశ్ కీ జగన్ ఎందుకు కావాల ంటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ఆదేశాల మేరకు తమ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ప్రజలకు కరపత్రాలు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మన్సూర్, జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అబ్దుల్లా, సచివాలయాల కన్వీనర్లు గృహ సారథులు వాలంటీర్లు వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# గద్వాల సోమన్నకు బాలసాహిత్యరత్నం బిరుదు ప్రదానం..

ప్రతి బింబాలు పుస్తకం ఆవిష్కరణ..



**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల పరిధిలోని కంబళదహాల్ గ్రామములో గణితోపాధ్యాయుడుగా పని చేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త బాలబంధు, తెలుగు బంధువు గద్వాల సోమన్నను బాల సాహిత్య రత్న బిరుదు వరించింది. మహర్షి వాల్మీకి సాంస్కృతిక సాహితిసంస్థఅధ్యక్షులు. విశ్రాంతి భూగర్భ గనుల శాఖ అధికారి డా. వి. డి. రాజగోపాల్ హైదరాబాద్ వారుఈ బిరుదునుప్రధానంచేశారు. అదే కాకుండా వారు రచించిన 42వ కొత్త పుస్తకం ప్రతిబింబాలు బాలగేయాల సంపుటిను శ్రీపద్మ డా. కొలకలూరు ఇనాక్ విశ్రాంతి ఫారెస్ట్ అధికారి ఎల్. కృష్ణారెడ్డి. డా.వి. డి.రాజగోపాల్. బిక్కికృష్ణ. నాళేశ్వరంశంకరం రాజా వాసిరెడ్డి మల్లేశ్వరి వారు చేతులు మీదుగా త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి. హైదరాబాద్ నందు ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం బాల సాహిత్య వేత్తను వారి విశేష తెలుగు సాహితీ కృషి గాను వారు సగౌర వంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలోకవులు. కళాకారులు. ఉపా ధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆవార్డుగ్రహీత తెలుగు బంధువు గద్వాల సోమన్నను. తోటి ఉపాధ్యాయులు శ్రేయోభిలా షులు గ్రామస్తులు విద్యార్థులు అభినందించారు.

# 19న హిందూ సమ్మేళనం

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్రవ్యాప్తంగా హిందూ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నంద్యాల నగరంలో ఈనెల 19వ తేదీన శ్రీశ్రీశ్రీ శివస్వామి, శ్రీనివాసమూర్తి, శ్రీశ్రీశ్రీ శివయోగేంద్ర సరస్వతి స్వామి వారు వస్తున్నట్లు నంద్యాల కన్వీనర్ చింతలపల్లె వాసు తెలిపారు. సోమవారం హిందూ సమ్మేళన పోస్టర్‌ను రామకృష్ణా విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, సత్యంరెడ్డి, సహ కన్వీనర్ రవీంద్ర, ధర్మ ప్రచారకులు శ్రీనివాసులు విడుదల చేశారు. ఈసందర్భంగా వాసు మాట్లాడుతూ 19వ తేదీన ఉదయం శోభాయాత్ర ధార్మిక సభ, భజన బృందాలు, భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. నగరంలో జరిగే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి భజన బృందం వారు ధార్మిక సంస్థల ప్రతినిధులు ప్రతి హిందూ బంధువు ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**శివదీక్ష దుస్తుల పంపిణీ :** సమరసత సేవా ఫౌండేషన్ కన్వీనర్ చింతలపల్లె వాసు ఆధ్వర్యంలో నంద్యాల మండలం పెద్దకొట్టాల గ్రామానికి చెందిన రామసుబ్బయ్యకు శివదీక్ష దుస్తులను దాత సిటీ కేబుల్ రిపోర్టర్ హరి చేతుల మీదుగా నంద్యాల ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు శివదీక్ష దుస్తులను ఇవ్వడం జరిగింది. హిందూ ధర్మాన్ని కాపాడే దిశగా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు.



సూర్య





బాణసంచ కాల్చుతున్న ఎమ్మెల్యే

## ఏపిలో సంక్షేమ వెలుగులు : ఎమ్మెల్యే

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** ఏపి సీఎం జగన్ పాలనలో సంక్షేమ వెలుగులు కొనసాగుతున్నాయని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని రాంపురంగ్రామంలో దీపావళి పండుగ సందర్భంగా సర్పంచు జయమ్మతో కలిసి బాణసంచ కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఏపిలో అర్హతనే ప్రామాణికంగా ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాలను అందించడమే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడం కేవలం సీఎం జగన్‌కే మాత్రం సాధ్యమన్నారు. సంక్షేమ పథకాలు మరోసారి అందాలంటే 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. దీపావళి పండుగ సందర్భంగా ఎమ్మెల్యేకు ఎస్.ఐ వేణుగోపాల్‌రాజ్ పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీమండల అధ్యక్షుడు భీమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయు పట్టణ, మండల కమిటీ ఎన్నిక



ఎన్నికైన సభ్యులు ప్రమాణం చేస్తున్న ఎస్టీయు సభ్యులు

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎస్టీయు సీనియర్ నాయకులు వెంకోబ అధ్యక్షతన వార్షిక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న రాజు, ఎన్నికల పరిశీలకులుగా ఎస్టీయు రాష్ట్ర అదనపు కార్యదర్శి వ్యవహరించి నూతన మండల శాఖ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఎస్టీయు మండల అధ్యక్షుడిగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి సుధాకర్ బాబు, ఆర్థిక కార్యదర్శి శేక్షావలి, ఎస్టీయు పట్టణ శాఖ అధ్యక్షుడిగా రవి, ప్రధాన కార్యదర్శి భీమరాజు, ఆర్థిక కార్యదర్శి జంబులయ్యలు ఎన్నికయ్యారు. అనంతరం ఎస్టీయు మండల, పట్టణ శాఖ ఎన్నికైన సభ్యులందరికి అభినందనలు తెలిపారు.

### నంద్యాలలో జరిగే ఏపి మహిళా సమాఖ్య

## మహాసభలను జయప్రదం చేయండి

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 17,18,19వ తేదిలలో నంద్యాలలో జరిగే ఏపి మహిళా సమాఖ్య మహాసభలను జయప్రదం చేయాలని ఏపి మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు జయమ్మ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబులు పేర్కొన్నారు. సోమవారం బోయగేరిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, మహిళలు, చిన్నారులు, దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ, నేరాల అదుపుకు ఉన్న చట్టాలను కఠిన శిక్షలు అమలు చేయాలని, మహిళలను కించపరిచే అసభ్యంగా చూపించే చిత్రాలను నిషేదించాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, వంట గ్యాస్ సిలిండ ర్ రూ. 500లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొంటారన్నారు. అనంతరం వారు మహాసభలను విజయవంతం కోరుతూ, కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ, పట్టణ కార్యదర్శులు సుదర్శన్, కల్లుబావి రాజు, ఏఐటీయుసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వెంకన్న, ఓబి నాగరాజు, సీపీఐ నాయకులు హర్షద్, మెకానిక్ వలి, సోమన్న, మహిళా సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న ఏపి మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు

### అధికారుల బేరం ..

# దీపావళి సంబరాలు భారం






**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** నరకాసురిని వదతో సంబరాల జరుపుకునే దీపావళి .. ఈ పండుగను కూడా ఈ సాంకేతిక యుగంలో కులమతాలకు అతీతంగా జరుపుకుంటున్నారు.. బాణ సంచా అమ్మెదుకాణాలతో అధికారం బేరం .. ఆకాశాన్ని అంటిన టపాసుల ధరలు.. దీపావళి సంబరాలు పెను బారం అయ్యాయి.. ఏ టపాసు ముట్టుకున్నా ముందు జేబు తడుముకోవాల్సిందే.. దీనంతటికి కారణం లేకపోలేదు.. ఇక్కడ మూడంచెల అనుమతులు పొందాలి దుకాణా దారులు.. ఆ అనుమతులు ఊరికేనే రావు అన్నది నగ్న సత్యం.. వీవర్స్ కాలనీ మైదానంలో ప్రతి ఏటా ఇక్కడి జనాభాని పట్టి 6 దుకాణాలు ఏర్పాటు చేసేవారు.. ఈఏడాది అవి కాస్తా 11 దుకాణాలకు చేరుకున్నాయి.. ఒక్కో దుకాణానికి 50 వేల రూపాయలు మామూళ్ల మత్తులో అధికారులు చేరుకున్నట్టు తెలియవచ్చింది. ఇలా అధికారుల బేరాలకు ..దీపావళి సంబరాలు అందరికి బారంగా కనిపించాయి.. అసలే కరువు విలయతాండవం చేస్తుంటే.. పల్లెలు అన్నీ వలసలతో ఖాళీ అయ్యాయి.. వ్యాపారాలు లేక అధికారులకు అందించిన మామూళ్లు తో పాటు వ్యాపారాల కోసం తెచ్చిన టపాసుల ధర, మూడు, నాలుగురోజుల నిర్వహణ ఖర్చు, వెరసి ఇతరులుకు అందించే మరో మామూళ్ల పర్వం పేరిట టపాసులు పేల్చాలంటే గుండెలు గుబేలు అనే విదంగా నడ్డి విరిచారు.. ప్రతి ఏటా ఇలాంటి పరంపరతో వినియోగదారునికి మాత్రం దీపావళి సంబరాలు అంబరాన్ని అంటకుండా చేస్తున్నాయి.. చిన్నపాటి టపాసులు కొందాం అన్న ఆశలు కూడా ఈ వ్యాపారులు, అదికారులనుండి అడియాసలు అయ్యాయి.. వేలకు వేల రూపాయలు పెట్టి కొన్న టపాసులు పైతం పోటీ వ్యాపారంలో తుస్సుమన్నాయే తప్ప ఎక్కడా పెద్ద శబ్ధాలతో మాత్రం ఎమ్మిగనూరు పట్టణం లాంటిదే మూగబోయిందంటే ఎంత మేర దోచారు.. ఎంతమేర వ్యాపారాలు ముందుకు సాగాయో అద్దం పడుతుంది..

## వేదోక్తంగా ఆకాశ దీపం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని ఆకాశ దీపం కార్యక్రమాన్ని వేదపండితులు వేదమంత్రాలతో నిర్వహించారు. సోమవారం ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్‌రెడ్డిచే వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంత్ శర్మల గణపతి పూజ, పుణ్యాహవాచనం కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసానికి సకల దేవతల ఆహ్వానం పలుకుతూ దీపాన్ని వెలిగించారు. ఆలయంలోని ధ్వజ స్తంభం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



మహానంది పుణ్యక్షేత్రంలో ఆకాశ దీపాన్ని వెలిగిస్తున్న దృశ్యం



పూజలు నిర్వహిస్తున్న దృశ్యాలు

**దర్శన వేళలు మార్పులు**

మహానంది పుణ్యక్షేత్రంలో కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఆలయ దర్శన వేళల్లో మార్పు చేసినట్లు ఈవో కాపు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మహానంది దేవస్థానం కార్యాలయంలో సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో వేలాదిగా తరలి వచ్చే భక్తులకు సరైన సేవలు అందిస్తూ ప్రశాంత వాతావరణంలో దర్శనాలు చేసుకొని వెళ్ళె విధంగా సిబ్బంది నడుచుకోవాలన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా కార్తీక ఆది, సోమవారాలతోపాటు పౌర్ణమి రోజున తెల్లవారం 4.30 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు నిరంతర దర్శనాన్ని కల్పిస్తున్నామన్నారు. మిగతా రోజుల్లో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు దర్శనం చేసుకోవడానికి ఏర్పాటు చేశామన్నారు. అలాగే కార్తీక పౌర్ణమి రోజున జ్వాలాతోరణం నిర్వహిస్తామన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

ముత్యాలు, నాణేలను కూడా సమర్పించారు. పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం లక్ష్మీదేవి అష్టోత్తరంను చదివారు. అశ్వీయుజ బహుళ చతుర్ధశినే నరక చతుర్ధశి అంటారు. నరక చతుర్ధశి తరువాత రోజే దీపావళి వస్తుందని పండితులు పేర్కొంటారు. వరాహస్వామికి, భూదేవికి అసుర సంధ్యా సమయంలో జన్మిస్తాడు నరకుడు, లోకకంటకుడైన నరకుడు విష్ణువు చేతిలో చావులేని విధంగా తల్లి చేతిలోనే మరణించేలా భూదేవి వరం పొందుతుందని పురాణవచనం. విష్ణువు మరో అవతారమైన కృష్ణుని అవతారంలో జన్మించగా భూదేవి సత్యభామగా జన్మించి కృష్ణునికి, నరకుడికి యుద్ధం జరిగినప్పుడు సత్యభామ

### ఆనందోత్సవాలతో

# దీపావళి సంబరాలు

తన విల్లుతో నరకుడిని విధించిందని పురాణాలు పేర్కొంటున్నాయి.

నంద్యాల పట్టణంలో ఆదివారం, సోమవారం రెండు రోజులు దీపావళి పండుగను ప్రజలు ఎంతో ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. తమ ఇళ్ళ ముంగిట దీపపు కుందుల్లో దీపాలను వెలిగించారు. దీపావళి మరుసటి రోజు నుంచి కార్తీక మాసం ప్రారంభం అవుతుండడంతో చాలా మంది దీక్షలు స్వీకరించారు. మంగళవారం ఉదయం నుంచి కార్తీక మాసం ప్రారంభమవుతుందని పండితులు పేర్కొనడంతో భక్తులు తెల్లవారుజామున లేచి చన్నీటి స్నానాలు ఆచరించి తమ ఇష్టమైన ఆలయాలకు వెళ్లి దీపాలను వెలిగిస్తారు. నెల



ఆనందోత్సవాలతో దీపావళి పండుగను చేసుకుంటున్న మహిళలు

రోజుల పాటు కార్తీక మాసంలో వనభోజనాలను ఆయా కుల సంఘాలు తమ నచ్చిన ప్రదేశాలలో ఏర్పాటు చేసుకుని కార్యాచరణ చేసుకుంటారు.

# శ్రీశైల క్షేత్ర పరిశోధనపై సమావేశం



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** శ్రీశైల క్షేత్ర పరిశోధన సంబంధిత అంశాలపై ఈవో డి.పెద్దిరాజు సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. గత నెల 17న దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అధ్యక్షతన పరిశోధనా మండలి సమావేశం జరిగింది.ఆ సమావేశంలో మంత్రి శ్రీశైల పరిశోధన సంబంధించి పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ మేరకు ఈవో నిర్వహించిన సమావేశంలో తగు ఛాయాచిత్రాలతో శ్రీశైల ప్రాకారకుడ్యం విశేషాలను వివరించే గ్రంథముద్రణను వీలైనంత త్వరలో చేపట్టాలని ఈవో సంబంధిత అధికారులకు సూచించారు. సంస్కృతం, తెలుగు, కన్నడ, తమిళం, మరాఠి సాహిత్యాలలోని శ్రీశైలక్షేత్ర ప్రస్తావ అంశాలను తగు విధంగా పరిశోధన చేసే చర్యలను వెంటనే చేపట్టాలన్నారు.కళావేదిక, మ్యూజియం, ఆధ్యాత్మిక గ్రంథాలయం, ఆర్ట్స్ గ్యాలరీ మొదలైన వాటి నిర్మాణాలకు స్థల పరిశీలన చేపట్టి, తగు అంచనాలను రూపొందించాలని ఇంజినీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా శ్రీశైల క్షేత్ర పరిధిలో గల అరుదైన వృక్ష జాతులను, ఔషధ మొక్కలను గుర్తించాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు. ఈ విషయమై వృక్షశాస్త్ర నిపుణుల, ఆయుర్వేద వైద్యుల అటవీశాఖ వారి సహాయ సహకారాలు అందించారన్నారు.సమావేశానంతరం ఏనుగుల చెరువుకట్ట ప్రాంతాన్ని కార్యనిర్వహణాధికారి పరిశీలించారు. సమావేశంలో డా.వేదాంతం రాజగోపాల చక్రవర్తి, ఆలయ, ధర్మప్రచారాల విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి.మోహన్, శ్రీశైల ప్రభ సంపాదకులు డా.సి.అనిల్ కుమార్, పర్యవేక్షకులు బి.శ్రీనివాసులు, దేవస్థానం సహాయ స్థపతి ఐ.యు.వి.జవహర్ లాల్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# టీటీడీ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** టీటీడీ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు టీటీడీపాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద టీటీడీ, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు ధార్మిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. మంగళవారం హనుమాన్ చాలీసా పారాయణం, బుధవారం మహాభారతం భజన, గురువారం భగవద్గీత భజన, శుక్రవారం గోపూజ, కుంకుమార్చన, అనంతరం శోభాయాత్ర నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డిలు ముఖ్యఅతిధిగా పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి మండల అధ్యక్షులు భీమారెడ్డి, బుధూరు నారాయణరెడ్డి, రిటైర్డు తహశీల్దార్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో పెరుగుతున్న దౌర్జన్యాలు...

# అక్రమంగా వసూళ్లు



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల రైల్వే స్టేషన్ ఆవరణంలో వాహనదారుల పట్ల, మహిళా ప్రయాణీకుల పట్ల పార్కింగ్ కాంట్రాక్ట్ దౌర్జన్యాలు మితిమీరి పోయాయని ప్రయాణీకుల పట్ల వాహనదారుల యజమానుల పట్ల కాంట్రాక్టర్ అనుచరులు కొంతమంది యువకులు రైల్వే స్టేషన్ ఆవరణంలో ఉండి మద్యంమత్తులో అందరిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు ఆరోపించారు. ఈవిషయంపై నంద్యాల రైల్వే స్టేషన్ మేనేజర్, జీఆర్‌పీ ఆర్‌పీఎఫ్ పోలీసులు గాని పట్టించుకోవడం లేదని దీనిపై విచారణ జరిపించాలని తక్షణ మే కాంట్రాక్ట్ పార్కింగ్ టెండర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజు ఎన్నో రైళ్లు నడుస్తున్నాయని ఈమధ్యకాలంలో జిల్లా కేంద్రం కూడా అయిందని జిల్లా కేంద్రంలోని ఇతర ప్రాంతాల నుంచి ప్రయాణీకులను డ్రాప్ చేయడానికి, పికప్ చేయడానికి స్కూటర్లు కార్లు, ఆటోల ద్వారా రైల్వే స్టేషన్‌కు అర్ధరాత్రి పూట వస్తుంటారని వారిపట్ల ఇక్కడ పార్కింగ్ కాంట్రాక్టర్‌గా టెండర్ దక్కించుకున్న వ్యక్తి అధికార పార్టీకి చెందిన వ్యక్తి అన్నారు. ఆయన అనుచరులు మద్యం మత్తులో అందరిపై దాడులు చేస్తున్నారని వీటిని అరికట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ

**ప్రజారక్షణ భేరిని విజయవంతం చేయండి:** భారత కమ్యూనిస్టు ఆర్టీ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన ప్రజారక్షణ భేరి విజయవాడలో అసమానతలు లేని అభివృద్ధి కోసం సీపీఎం పార్టీ విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ ఎంబి స్టేడియంలో లక్షమందితో భారీ బహిరంగ సభ జరగబోతున్నదని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఎం పార్టీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీని జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సీపీఎం పార్టీకి ఒక సవాలు విసరబోతున్నామని కేంద్రంలో బీజేపీ పార్టీ రాష్ట్రంలో వైయస్సార్ సీపీ పపార్టీ రెండు కలిసి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. ప్రత్యేక హోదా 15సంవత్సరాల ఇస్తామని మాట తప్పారన్నారు. అసమానతలు లేని అభివృద్ధి సీపీఎం పార్టీతోనే అవుతుందని చెప్పడానికి ప్రభుత్వానికి సవాల్ చేస్తూ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పుల్లా నరసింహులు, గౌస్, లక్ష్మణ్, వెంకట్, తోటమద్దులు, సుబ్బారావు, జైలాన్, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



మాట్లాడుతున్న గ్రంథాలయ అధికారి

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** ఈనెల 14 తేది నుండి 20వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి విశ్వనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, 14న గ్రంథాలయవారోత్సవాలను ప్రారంభించడం, 15న పుస్తక పఠనం, 16న గ్రంథాలయ ఉత్సవాల్లో ప్రముఖులను స్మరించుకోవడం, 17న వ్యాసరచన, 18న చిత్రలేఖనం, 19న మహిళ దినోత్సవం, 20న వారోత్సవాల ముగింపు ఉంటుందన్నారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు బాబుతోనే గ్యారెంటీ



బాబు షూరిటి మ్యానిఫెస్టో వివరిస్తున్న మాజీ సర్పంచ్ అంకన్న యాదవ్

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజల భవిష్యత్ బాబుతోనే గ్యారెంటీ అని మాజీ సర్పంచ్ చెలుంగారి అంకన్న యాదవ్ ఆదివారం తెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన దొర్నిపాడులో బాబు షూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని తెలుగుదేశం ప్రభుత్వంలోని బీసీలకు పెద్దపీట వేశారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయాలని ఈ రాక్షస పాలనను తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ టీడీపీకి అండగా నిలవాలని ఆయన కోరారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి టీడీపీ అమలు చేయబోయే 6 సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. బాబుతోనే ప్రజలందరికీ మంచి జరుగుతుందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలందరూ అండగా ఉండాలని రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే బాబుతోనే సాధ్యమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి టీడీపీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెలుంగారి అంకన్న యాదవ్, చెలుంగారి అమరేశ్వర యాదవ్, కిట్టయ్య, శ్రీను, షరీఫ్, మాబాషలు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి వేడుకలు

## – దీపాలతో ఖో–ఖో క్రీడా ప్రాంగణం అలంకరణ

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో దీపావళి పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈవేడుకలను రెండురోజులపాటు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంట్లో దీపాలతో అలంకరించి బాణాసంచాలు పేల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ప్రతి ఒక్కరు సుఖ:సంతోషాలతో ఉండాలని దీపావళి కాంతులు ప్రతి ఇంటిలో వెదజల్లాలని దేవుణ్ణి ప్రార్థించడం జరిగింది. అలాగే ఖో–ఖో క్రీడాకారులు పిడి ఖలీలహ్మద్ ఆధ్వర్యంలో క్రీడాకారులు ఖో–ఖో క్రీడా ప్రాంగణం మొత్తం దీపాలతో అలంకరించి వేడుకలు జరుపుకోవడం జరిగింది.



దీపాలతో ఖో–ఖో క్రీడా ప్రాంగణం

# వడ్డెరులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

- ★ చేదోడు పథకం వర్తింపజేయాలి
- ★ ఎస్‌టీల సాధన దిశగా పోరాడాలి
- ★ ఓబన్న సేవాసమితి నేతలు పిలుపు

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** వడ్డెరులను రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల ఆదుకోవాలని స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న సేవాసమితి జాతీయ అధ్యక్షులు బాల నరసింహులు, ప్రధాన కార్యదర్శి న్యాయవాది ఉరుకుందు, జిల్లా అధ్యక్షులు వారుసు శ్రీనివాసులు డిమాండ్ చేశారు.ఆదివారం నందవరం మండలం నాగలదిన్నె గ్రామంలో వడ్డెరుల సంఘం కార్యవర్గాన్ని నూతనంగా ఎంపిక చేసేకార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో వడ్డెరులు ప్రధానంగా తాపి కార్మికులుగా జీవనం సాగిస్తున్నారు. వారికి కనీస వనరులు అయిన ఇసుక, గ్రావెల్, మైనింగ్ అనుమతులు ఇవ్వకుండా జీవనాదారాన్ని కోల్పోయేలా చేశారని కావున వడ్డెరులకు జగనన్న చేదోడు పథకంలో చేర్చి ఆర్థికంగా అభయం అందించాలని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. వడ్డెరులను ప్రధానంగా ఎస్‌టి జాబితాలో చేర్చాలని, అందుకు వడ్డెరులు ఐక్యతతో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నాగుల దిన్నెలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహం ప్రతిష్టకు సహకారం అందించాలని గ్రామంలోని యువకులు కులసంఘం పెద్దలను కోరారు దీంతో వారు విగ్రహం ఏర్పాటుకు సమస్యలు తలెత్తని స్థలాలు చూయిస్తే ఓబన్న విగ్రహం అందించడం జరుగుతుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాలా నరసింహులు

**నూతన కమిటీ ఎన్నిక :** నాగలదిన్నె గ్రామంలో వడ్డె ఓబన్న సేవాసమితి గ్రామ కమిటిని నూతనంగా ఎన్నుకున్నారు. గౌరవఅధ్యక్షులుగా వడ్డె గుంజ బజారి, అధ్యక్షులుగా వడ్డె భీమన్న, ప్రధాన కార్యదర్శిగా వడ్డె శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా వడ్డె నాగరాజు, మహిళా అధ్యక్షురాలిగా సుమిత్ర, మహిళా ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరి, కార్యదర్శిగా అంజి, కోశాధికారిగా వీరశేఖర్, సహాయ కార్యదర్శులుగా బాలరాజు, మేఘనలతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకుని నియామక పత్రాలు అందించారు.

సూర్య



# సమస్యలకు నిలయంగా మారిన రాగిమాన్‌దొడ్డి గ్రామ పాఠశాల

**సమస్యల వలయంలో రాగిమాన్ దొడ్డి పాఠశాల**

**89 మంది విద్యార్థులకు గాను ఇద్దరే ఉపాధ్యాయులు**

**నాడు- నేడు కింద రూ.22 లక్షలు నిధులు మంజూరు**

**రూ.8 లక్షలు మాత్రమే వ్యయం చేసిన అధికారులు**



**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల పరిధిలోని రాగిమాన్‌దొడ్డి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల సమస్యలకు నిలియంగా మారింది. ఈపాఠశాలలో మౌలిక వసతులు లేక ఇటు విద్యార్థులు అటు ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురవుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. ముఖ్యంగా ఈ పాఠశాలలో 4గదులు మాత్రం ఉన్నాయి.అందులో మిగిలిన రెండు గదులను అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన రెండు గదులలో 1వ తరగతి నుంచి 3వ తరగతి వరకు ఒక గదిలోను మరోకగదిలో 4. 5. వతరగతి విద్యార్థులు కూర్చోవడం జరుగుతుంది. ఈపాఠశాలలో మొత్తం కలిపి 89మంది వరకు విద్యార్థులుతమ విద్యబ్యాస్యాన్ని కోనసాగిస్తున్నారని వారు చెప్పారు. అలాగే ఈ పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రెండవ ఫేసు కింద నాడు.. నేడు పథకం కింద రూ. 22 లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేసనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలిపారు. అయితే రూ. 22 లక్షల్లో కేవలం రూ. 8 లక్షల రూపాయలతో పాఠ శాలకు కొంతమేరపనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు.అలాగే తాగునీటి విషయానికి వస్తే నీటి ట్యాంకు ఉన్న అది నిరుపయోగం గా మారిందని విద్యార్థులకు తాగునీరు లేక పోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మరుగుదొడ్లు నిర్మించిన వాటికి టైల్స్ అమర్చిన దాఖలాలు లేవని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా పాఠశాలలో మధ్యాహ్నం భోజనం కూడా సక్రమంగా లేకపోవడంతో కొంత మంది విద్యార్థులు తమ తమ ఇళ్లలోనే భోజనం చేసి పాఠశాలకు వెళ్లి పోతున్నారని విద్యార్థులతల్లి దండ్రులు అంటున్నారు.ఈ పాఠశాల నందు ఎన్నోసమస్యలు ఉన్న కనీసం విద్య శాఖ అధికారులు. విద్యకమిటీచైర్మన్ కూడా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో నెల కొన్న సమస్యలపై మేజర్ న్యూస్ విలేకరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ నివాసులను అలాగే విద్య కమిటీ చైర్మన్ ను వివరణ కోరగా అందుకు వారు మాట్లాడుతూ పాఠశాలకు నాడు.. నేడు పథకం కింద రెండువ ఫేస్ కింద రూ 22ల లక్షలు నిధులు మంజూరు అయ్యాయని అయితే ఈనిధులలో కేవలం రూ 8 లక్షల వరకు వివిధ పనులు చేపట్టడం జరిగిందన్నారు. సిమెంట్ కొరత వల్ల ఇంకా పనులు చేపట్టలేదని అందువలన పనులు కొంత ఆలస్యం అవుతుందని వారు వివరణ ఇచ్చారు..

# వైభవంగా మల్లన్న వెండి రథోత్సవం



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల క్షేత్రంలో సోమవారాన్ని పురస్కరించుకొని భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లకు సాయంత్రం వెండి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించారు.అనంతరం స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఆశీనులను చేసి,అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈవో డి.పెద్దిరాజు దంపతులు,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల్లో జగనన్నను సీఎంగా చేసుకోవాలి



**కర్నూలు,క్రైం మేజర్‌న్యూస్ :** ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలంలోని తెర్నేకల్ గ్రామంలో వైసీపీ జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ మరియు అసెంబ్లీ పరిశీలకులు తెర్నేకల్ సురేందర్ రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కప్పట్రాళ్ళ బొజ్జమ్మ, వైసిపి పంచాయతీ రాజ్ విభాగం జోనల్ ఇంచార్జ్ జెడ్పిటిసి విరుపాక్షి,మాజీ జెడ్పిటిసి రామచంద్ర నాయుడు పంచాయతీ రాజ్‌వింగ్ జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్ మరియు సర్పంచులు వెంకటరెడ్డి,నాగిరెడ్డి, అరుణ్ కుమార్,వెంకటరామిరెడ్డి, శివారెడ్డి, వీరన్న, రామకోటిరెడ్డి రాజన్న, రామిరెడ్డి, రాఘవేంద్ర ఎంపీటీసీలు సీనియర్ నాయకులు తలమరి అంపిరెడ్డి అలిగేర వెంకట రెడ్డి, ప్రహల్లాద రెడ్డి, మైనార్టీ నాయకుడు ఇమామ్ హుస్సేన్, వీరన్న, ములుగుందం శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి,పులినరేష్,అశోక్ రెడ్డి మల్లికార్జునరెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తునహాజరైయ్యారు. నూతన గృహ ప్రవేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి సురేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపా రు.అనంతరం తెర్నకల్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో జగనన్ననే సీఎంగా చేసుకో వాలని అందరూ కష్టపడి పని చేయాలని కోరారు.

# టీడీపీ నాయకులపై దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యే బీసీ

**– టీడీపీ నాయకులపైన అక్రమ కేసులు**

**– పార్టీ కార్యక్రమాలలో విజయ్ కుమార్ చురుగ్గా ఉన్నాడనే దాడి**



**పోలీసులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి**

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్లకు చెందిన తెలుగు యువత మంద విజయ్ కుమార్‌పై వైసీపీ నాయకులు నాగేశ్వర రావు మరియు అతని అనుచరులు దారుణంగా దాడి చేయడంపై బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి అయిన మంద విజయ్ కుమార్‌ను తన ఇంటి మీదికి వెళ్లి అతనిని వైసీపీ నాయకుడు నాగేశ్వరరావు మరియు తన అనుచరులు కలిసి మంద విజయ్ కుమార్‌ను తన ఇంటి నుంచి మెయిన్ రోడ్డులో దాదాపు కిలోమీటరు వరకు దారుణంగా హింసాత్మకంగా చెప్పులతో తన్నుకుంటూ పోలీసు స్టేషన్ వద్ద కూడా దారుణంగా చితకబాది తిరిగి అతనిమీదనే అక్రమ కేసు బనాయించి పోలీసు స్టేషన్‌లో వేసిన దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. మంద విజయ్‌కుమార్ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ఒక కారణం అయితే హైదరాబాద్‌లో జరిగిన ఎం.ఆర్.పి. ఎస్ సభకు తన కులము వారిని అధిక సంఖ్యలో తరలించి విజయ వంతం చేయడంతో అతనికి వచ్చిన ఇమేజ్‌ను భంగపరచాలనే ఉద్దేశం తోనే వైసీపీ నాయకుడు నాగేశ్వరరావు తన అనుచరులతో కలిసి మంద విజయ్ కుమార్‌ను ఈ విధంగా దాడి చేశారన్నారు. అంతేకాకుండా నాగేశ్వరరావు చేస్తున్న అక్రమ పనులు, భూ కబ్జాలు గురించి సోషల్ మీడియాలో పెట్టి కేసు కూడా పెట్టినందున నా మీదనే కేసు పెడతావ నా కొడక అంటూ అసభ్యంగా మాట్లాడుతూ పెట్టిన కేసు వెనక్కి తీసుకో లేదంటే నీ అంతు చూస్తా అంటూ పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

# ఈనెల 17నుండి బాపులదొడ్డిలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడుబూరు మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామంలో ఈనెల 17వ తేది నుండి మూడు రోజుల పాటు శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ధ్వజ స్తంభం ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమం జరుగుతుందని గ్రామ పెద్దలు అయ్యప్ప. మాజీ ఎంపిటిసి.మహదేవ్ గవిగట్టు ఎంపిటిసి లక్ష్మి.హులికన్వి గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ్ విలేఖరు లకు తెలిపారు. అలాగే ఈ మహోత్సవం కార్యక్రమం ఈనెల 17వ తేదినుండి మూడు రోజుల పాటు కార్యక్రమాలు జరుగుతున్నా యని వారు చెప్పారు. అందులో భాగంగా 17వతేదిన అనగా శుక్రవారం రోజు ఉదయం 8 గంటల నుంచి పురోహితులతో యజ్ఞ యాగం జరుగుతుందన్నారు. అలాగే 18వ తేదీన శనివారం రోజున ధాన్య పూజ. జలపూజ వంటి కార్యక్రమాలు జరుగుతాయని అదే విధంగా 19తేదిన ఆదివారం రోజున ఉదయం 9-15నుండి 9-45.నిమిషముల వరకు సరియగు ధనుర్లగ్న. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే అదేరోజు మద్యాహ్నం 1-30నిమిషాలకు భక్తులకు అన్నదానం కార్యక్రమాలు జరుగుతున్నాయని వారు చెప్పారు. కార్య క్రమానికి గ్రామ చుట్టుపక్కల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకొని తమతమ మొక్కులు తీర్చుకోవాలని వారు భక్తులను కోరారు.

# రోడ్డుపైనే పేరుకుపోయిన చెత్తచెదారం

**– సచివాలయాలకు, స్కూళ్లకు వెళ్లలేక విద్యార్థులు, ప్రజల అవస్థలు**

**– డివిజన్ పంచాయతీ అధికారి సచివాలయాలు ఉన్నా పట్టించుకోని వైనం**



**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** పేరుకుమాత్రం మేజర్ పంచాయతీ అని, పట్టణంలో పారిశుద్ధ్య పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. స్థానిక పట్టణంలో రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి కాల్వలపై నుండి పూడిక మురికినీరు రోడ్డుపై చేరి చెత్తచెదారం పేరుకుపోయి బురదమయం కావడంతో దోమలు, ఈగలు ఎక్కువ అయ్యాయని, దోమల కాటు వలన రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదువుకుంటు న్నారని, సచివాలయాలకు పనుల నిమిత్తం వస్తున్న ప్రజలకు,బడులకు వెళ్లేందుకు దారి లేక చాలా అవస్థలు ఏదుర్కొంటున్నారని తెలిపారు. డిగ్రీ కాలేజీ, గ్రంథాలయం, మూడు సచివాలయాలు, డివిజన్ పంచా యతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట ఉన్న పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం గమ నార్హం. ముఖ్యంగా పంచాయతీ డివిజనల్ అధికారి, సచివాలయ సిబ్బంది, సెక్రటరీలు చోద్యం చూస్తున్నారేతప్ప, ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచా యతీ కార్యాలయంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ కొరత ఉండడం వలన పట్ట ణంలో పారిశుద్ధ్య పనులలో లోపం జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తు న్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద పట్టించుకోని పంచాయతీ సిబ్బంది అధికారులు కాలనీలో ఏమాత్రం పట్టించుకుంటారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# నరకచతుర్దశి సందర్భంగా శ్రీమఠంలో ప్రత్యేక పూజలు



**మంత్రాలయంమేజరున్యూస్ ః** నరకచతుర్దశి సందర్భంగా శ్రీమఠంలో పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక మంగళహారతితో ప్రారంభించారు. శ్రీమఠం ప్రాంగణంలో బ్రహ్మ కరార్చిత మూలరాములదేవులకు, శ్రీమఠం పూర్వపు పీఠాధిపతుల బృందావనాలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆచారాలమేరకు తైల అభ్యంగన,తులసి పూజ, గోపూజ, తదితర దైవిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఊంజల మంటపంలో పీఠాధిపతులకు ఆయన పూర్వాశ్రమంలో తల్లి నారీకృత నీరాజనం, తైల అభ్యంగనం నిర్వహించారు. ఈ సంద ర్భంగా భక్తులకు అనుగ్రహ సందేశమిచ్చి మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదించారు.